దాత

**కాసుల పుల్లారావు**

సాధకుడు, కోశాధికారి,

అచ్యుతాశ్రమము, గుంటూరు శాఖ.

# శ్రీ అచ్యుతాశ్రమ శాంతిమంత్రములు

**(అర్ధ వివరణతో సహా)**


ఆంధ్రానువాదము :

**నేమకల్లు రామన్న**

**కె. లక్ష్మణరావు**

సంగ్రాహకులు:

**స్వామి జయతీర్థులు**

**బి.హెచ్. నాడగౌడ్**



ప్రకాశకులు :

**శ్రీ అచ్యుతాశ్రమము**

విరుపాపురగడ్డ, సానాపుర పోస్టు,

గంగావతి తాలూక, కొప్పళజిల్లా,

కర్నాటక - 583234

జగత్తున అజ్ఞానాంధకారము అధికముగా ఉన్నది. అయినను, భవిష్యత్తు యొక్క శుభ దృశ్యము భవ్యమై కనబడుచున్నది. అఖండ సత్యమును అరయుటకు సాధనమైన వేద విద్య (యోగవిద్య) సర్వ మానవులలో నెలకొనునట్లు కృప జేయుము. ఓ గురువర్యా ! అచ్యుతా! నీకు నమస్కారము.

## స్వస్తి వాచకము

| శిష్యులు | గురువు |
|---|---|
| **ఓం సర్వేజనాః సుఖినోభవంతు ।** | **తథాస్తు ।** |
| సర్వజనులు సుఖపడుదురు గాక | |
| **లోకాః సమస్తాః సుఖినోభవంతు ।** | **తథాస్తు ।** |
| సర్వలోకములు సుఖమయమగు గాక. | |
| **తత్త్వ దిగ్విజయ ప్రాప్తిరస్తు ।** | **తథాస్తు ।** |
| తత్త్వ జ్ఞానము విశ్వవ్యాప్తమగును గాక. | |
| **శాంతి రేవ శాంతి రస్తు ।** | **తథాస్తు ।** |
| శాంతి సర్వత్రా ఉండు గాక. | |
| **సమస్త సన్మంగళాని భవంతు।** | **తథాస్తు ।** |
| సమస్తమూ మంగళప్రదమగు గాక. | |

**ఓం హరిః ఓం స్వస్తి।**

స్వస్తికి ఫలము నిచ్చు హరికి నమస్కారము

### మంగళము

**ఓం నమో అఖిల కళ్యాణ కారణాయ । కారుణ్య కాయాయ।**

**నమో శ్రీ ఆదిదేవాయ అచ్యుతాయ మంగళమ్ ।**

విశ్వ కళ్యాణమునకై అవతరించిన వాడునూ, కారుణ్యమూర్తియూ, ఆదిదేవుడునూ అయిన శ్రీ అచ్యుతునకు మంగళమగు గాక. ఆయన ఎల్లరకు మంగళమునే కరుణించుదురు గాక.

# శ్రీ అచ్యుతాశ్రమ శాంతి మంత్రములు

## (వ్యాఖ్యాన సహితము)

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఓం శ్రీ ఆదిదేవాయ అచ్యుతాయ నమః**

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

'ఓం' అను శబ్దము ప్రణవ సంకేతము. ప్రణవమనగా ప్రాణశక్తి యొక్క సహజమైన గతాగతిలో ఉద్భవించు శబ్దము. ఆ శబ్దము, స్థూలమును మనము 'ఓం' అని ఉచ్చరించిన ఎట్లు వినబడునో అట్లుండును. ప్రాణుని స్పందనము వలననే సర్వమూ బ్రహ్మాండము నందు స్థితమై యున్నది. కావున జ్ఞానులు సర్వదా ప్రణవోచ్చారణమును ఉపదేశించినారు. దీని ఉచ్చారణ కేవలము బాహ్యాంగమునకే నిలువక, దేహము నందలి ప్రాణుని దాని సహజ గతాగతి యందుంచుట వలన శ్రేష్ఠమైన ఫలితముండును.

ఏ సంకల్పముతో గాని వేదోపనిషత్ మంత్రములను పఠించు నపుడు ప్రతి మంత్రము మొదట మరియు తుదిని ప్రణవ సంకేతమైన ఈ 'ఓం' శబ్దమును చేర్చునట్టి ఉత్తమ పద్ధతి మన సంప్రదాయమున ఉన్నది. తపస్సు కూడ ప్రణవముతోనే ప్రారంభ మగును. ప్రణవమున ఏకమైన మనస్సు శాంతి స్థితిని పొందును.

సర్వమునకు మూలకారణుడైన పరశ్రేష్ఠుడు సదా శాంతి సంస్థితుడు. శాంతియే మానవుడు పొందవలసిన పరమోన్నత స్థితియని ప్రభుశ్రీ యోగి అచ్యుతుల నిర్ణయము. శాంతికి జ్ఞానమే మూలము. జ్ఞానమునకు తపస్సు మూలము. తపస్సునకు ప్రణవోపాసనయే ఆధారము.

'శాంతి' అను శబ్దమును మూడుసార్లు ఉచ్చరించు పరిపాటి కలదు. మనలో అంతర్గతమైన విశ్వము యొక్క మూడు స్థిరములైన ఆధిభౌతిక, ఆధి దైవిక మరియు ఆధ్యాత్మికములందు (తాపత్రయము) శాంతి నెలకొనవలయునని ఈ క్రమము నిర్దేశింప బడినది.

పరశ్రేష్ఠుని సహజమైన చేతనా స్పందన ఫలితముగా రూపము బడసిన ఆదిపురుషుడే ఆదిదేవుడు. చ్యుతిలేని ఆ అచ్యుతునకు మా నమస్కారములు. అన్నియూ శాంతిమయము అగును గాక !

**ఓం తత్సత్ శాంతిః ఓం**

సర్వమునకు మూలమైన ఆ పరశ్రేష్ఠుడు (సత్) సదా శాంతియందు సంస్థితుడు. శాంతియే అతని సహజ స్థితి. అట్టి శాంతిని ప్రణవోపాసన మూలముగా పొందవచ్చును.

**ఓం శ్రీ గురుభ్యో నమః ఓం**

ప్రణవోపాసన క్రమము నేరింగి అభ్యసించుటకు అనుభవజ్ఞుడైన గురువే శరణ్యము. అట్టి గురువునకు నమస్కారము. శాంతికి సోపానమైన ప్రణవోపాసన ప్రాణుని నుండే సాధ్యమగును. కావున ప్రాణుడే గురువు.

**ఓం హరిః ఓం**

పరశ్రేష్ఠుని చేతనము వలన ఉత్పత్తియైన ప్రాణశక్తి విశ్వ వాప్తియై సర్వమునూ సూత్రము వలె లోగొన్నది. అది పాపములను (అజ్ఞానము, మృత్యువు ఇత్యాదులను) తొలగజేయునట్టిది. అట్టి చేతనమును ప్రణవము మూలముగా చేరవలసి యున్నది. సర్వభూతములందున్న ప్రాణశక్తికి హరియే కేంద్రము.

**ఓం శివాయ నమః ఓం**

సర్వ వ్యాప్తియైన ఏ చేతనము సదా శాంతిధామమూ, మంగళ కరమూ అయినదో అదే మరొక రూపములో మనస్సుగా సర్వభూతము లందు వెలసి యున్నది. సర్వమునకు ఆ మనస్సే కారణము. ఆ మనస్సునకు అభిమాన దేవతయైన శివునకు నమస్కారము.



వాయు మథనము వలన వేడి ఉత్పత్తియై పాంచ భౌతికమైన దైహిక కల్మషములు (పాపములు) భస్మమై దేహము పరిశుద్ధమగును. ఇదే ప్రాణ యజ్ఞము. దీనిని నిరంతరము చేయవలెను. చేసిన దానిని స్మరించవలెను. మన లక్ష్యము సదా ఇందే ఉండును గాక. ఇది అక్షయ ఫలము నిచ్చును.

**ఓం నమో పరంబ్రహ్మ చిదాత్మకం ।**
**వందే పరమానంద శాంతాకారం । సర్వాత్మ శోభితం ।**
**సద్వందే శాంత ముమేశ మీశం ।**
**రాగాది రోగాన్ సతతాను శాస్త్రే । గురు ప్రవీరాయ నమః।**
**ఓం శాంతిః శాంతిః శాంతిః (ప్రభు శ్రీ యోగి అచ్యుత)**

ఆత్యంతిక బ్రహ్మత్వమున సదాస్థితుడై, ఆత్యంతిక ఆనందములో సదా ఉందు వాదును, శాంతినే తన సహజత్వముగా కలవాడును, సర్వుల ఆత్మలో శోభించువాడును, శాశ్వతుడును, శాంతుడును, సృష్టికి కారణమైన మాతృశక్తికి యజమానుడును, రాగాది రోగములను సదా నిగ్రహింపగల సర్వ సమర్థుడైన గురువుకు నమస్కారము.

**ఓం త్వద్దత్త తత్త్వమితి జీవాత్మ తత్త్వం ।**
**సంతృప్తి భక్తియుత సాధకానామ్ ।**
**తదేక సత్యం సంభవతి సౌఖ్యమ్ ।**
**అచ్యుతం తం నమామి॥**

ఓ అచ్యుతా ! నీ వలన అనుగ్రహింపబడిన తత్త్వము, జీవాత్ముల తత్త్వము, దాని సాధనలో తృప్తియు, జీవాత్ముల మూలకారణమైన శాశ్వత సత్య సత్యదర్శనమూ, దాని ఫలమైన సుఖమూ కలుగును. అటువంటి తత్త్వమును కరుణించిన అచ్యుతునకు (నీకు) నమస్కారము.

**జగదంధకార ముద్రేక రూపం ।**
**గగనాంతర భావన భవ్య దృశ్యం ।**
**అగణిత సత్య వేద విద్యా స్థాపన ।**
**కృపాం కురుమే గురో । శ్రీ అచ్యుతం నమస్తే ।**
**ఓం శాంతిః శాంతిః శాంతిః (బ్రహ్మశ్రీ విజయీంద్రులు)**

**ఓ మిత్యేవం ధ్యాయథ ఆత్మానం స్వస్తివః ।**
**పారాయ తమసః పరస్తాత్ ।**

రథచక్రము యొక్క కుంభము నందు ఆకులు ఒకటిగా చేరి యుండునట్లు దేహమునందలి సర్వనాడులు కూడునట్టి కేంద్రము వైపు ప్రాణుడు పై గతి యందు సంచరించునపుడు బహు విషయములు అనుభవ వేద్యమగును. శరీరమును అదుపున పెట్టు ప్రాణుని కేంద్రము మెదడునందున్న బ్రహ్మపురి దగ్గర నున్నది. ఈ విజ్ఞానమును ఎరిగిన వారు ఆత్మానందమును అనుభవించి అంధకారమును దాటి అమృతత్వమును బడయుదురు.

**యః సర్వజ్ఞః సర్వ విద్య స్యైష మహిమాభువి।**
**దివ్యే బ్రహ్మపురే । హ్యేషవ్యోమ్న్యాత్మా ప్రతిష్ఠితః।**

ఈ ఆత్మ సర్వజ్ఞమూ, సర్వ విద్యాపారంగతమూ, మహిమాన్వితమై భూమి పై ప్రతిష్ఠితమై యున్ననూ, దాని మూలము దివ్యమైన బ్రహ్మపురియే అయి ఉన్నది.

**మనోమయః ప్రాణశరీర నేతా**
**ప్రతిష్ఠితోన్నే హృదయం సన్నిధాయ ।**
**తద్విజ్ఞానేన పరి పశ్యన్తి ధీరాః**
**ఆనందరూప మమృతం యద్విభాతి ।**
**ఓం శాంతిః శాంతిః శాంతిః (ముండకోపనిషత్ 2-2-4)**

ఈ ఆత్మ మనోమయమై, ప్రాణుని, శరీరమును నియంత్రించు కొనుచూ, బ్రహ్మపురి యందుస్థితమై యున్నది. ఈ ఆత్మ విజ్ఞానమును ఏ ధీరులు పూర్ణముగా అనుభవపూర్వకముగా నెరుగుదురో ఆదీరులకు ఆనంద రూపమైన అమృతత్వము ప్రాప్తించును.

**ఓం వాయు రనిల మమృత మథేదం । భస్మాంతం శరీరమ్।**
**ఓం క్రతో స్మర కృతం స్మర । క్రతో స్మర కృతం స్మర।**
**ఓం శాంతిః శాంతిః శాంతిః (ఈశావాస్యోపనిషత్)**



## ఓం ఆత్మా సర్వోత్తమః ఓం

ప్రాణము – మనస్సు. ఈ రెండు శక్తుల ద్వారా మన దేహములో ఏ చేతనము లీలా మయముగా ఆడుచున్నదో అదియే ఆత్మయని గుర్తించబడినది. ఈ ఆత్మ ఆ పరమాత్ముని (పరశ్రేష్ఠుని) ప్రతినిధిగా లేక ప్రతిబింబముగా మనలో నెలకొన్నది. ఈ ఆత్మ సర్వశ్రేష్ఠమైనది. అట్టి సర్వోత్తమమైన ఆత్మనే శరణు పొందినచో ఆ పరశ్రేష్ఠుని కృప లభించును. దానితో దీని కలయికనే యోగమని వ్యాఖ్యానించిరి. (ఇది ప్రభు శ్రీ యోగి అచ్యుతులదే యైన విశేష సూత్రము. ఆత్మను 'సర్వోత్తముడని' ఏ జ్ఞానియు స్తుతించినట్లు కనబడలేదు.)

## ఓం వాయు జీవోత్తమః ఓం

ప్రాణమున్న సర్వభూతములయొక్క, ముఖ్యముగా మానవుల యొక్క ఉత్తమగతికి వాయువే ఆధారము. ప్రాణునకు కావలసిన పోషకాంశమును వాయు మథనము ద్వారా పొందవలసి యున్నది. మోక్ష సాధనకు శ్రమించునట్టి ప్రాణము, వాయువు మథించి ఇచ్చునట్టి అశనము చేత మాత్రము పుష్టి నొందును. దేహము మరియు మనస్సునకు అంటిన దోషములను శుద్ధి పరచుకొని అంతర్ముఖత నొంది జ్ఞానోదయము, ఆనందానుభవము పొందుటకు వాయు మథనమే సాధనమైనందున, జీవులకు వాయువే ఉత్తమము.

## ఓం అత ఏవ ప్రాణః ఓం

వాయువు మరియు ప్రాణము సర్వదా జతగా ఉండి, క్రియాత్మకమై ఉన్నది. ప్రాణునెరుగుటకు వాయువే ఆధారము. వాయువనగా ప్రాణము అనునంతటి తాదాత్మ్యము ఆ రెండిటిలో గలదు.

## ఓం ప్రాణస్తథానుగమాత్ ఓం

మూలచేతనము నుండి వచ్చిన ప్రాణుని వాయు మథనము మూలముగా నెరుగవలసియున్నది. సాధనలో ఆ ప్రాణునితో మనస్సు

మిలనమై, పై స్థితి యందు సాగినపుడు, ఆత్మానుభవము, జ్ఞానప్రాప్తి యగును. ఇది కలుగుటకు ప్రాణము ముఖ్యము.

**ఓం ఆకారస్థలింగాత్ ఓం**

లింగము (Absolute) ఆకాశమునందు (Space) స్థితమై యున్నదని బాదరాయణ బ్రాహ్మసూత్రము ఘోషించిననూ ప్రభుశ్రీయోగి అచ్యుతులు అది ఆకారము నందు స్థితమై యున్నదని చెప్పిరి. మూలమునుండి బహిర్గతమైన ఆత్మ (లింగము) ఇట ఆకారమున్న దేహము నందు స్థితమై యున్నదని అర్థము. నిత్య దేహియైన పరశ్రేష్ఠుడు. అనంతాకాశము నందున్నపుడు, సర్వోత్తమమైన ఆత్మ రూపమున్న చిన్న గూడు నందు స్థితమై యున్నది.

**ఓం అశనగతః ప్రాణః ఓం**

ఈ ప్రాణుడు అశనాధారి. అశన మనగా అన్నము. ఇది వాయు మథనము వలన దేహము నందు ఉత్పత్తియై ప్రాణునకు లభించును. వాయు మథనమే ప్రణవోపాసనలో ప్రథమ సోపానము. అశన స్వీకారముతో పరిపుష్టి నొందిన ప్రాణుడు శక్తినొంది, మనస్సుతో కూడి పైకి ఎగబ్రాకి తన మూలస్థానమును చేరినపుడే ఆత్మ జ్ఞానము లభించును. మనము తిను స్థూలాహారము సూక్ష్మమైన ప్రాణునికి తగినది కాదు. స్థూలాహారము స్థూలదేహమునకు మాత్రమే. సూక్ష్మమైన ప్రాణునకు సూక్ష్మమైన అశనము అవసరము.

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

అన్నియూ శాంతిమయమై, అంతటా శాంతి నెలకొను గాక!

**ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే**
**పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ॥**
**ఓం శాంతిః శాంతిః శాంతిః (ఈశావాస్యోపనిషత్)**

అది అనగా సర్వమూలమూ, పరమూ, శ్రేష్ఠమూ అయిన అది పూర్ణము. ఇది అనగా దాని ప్రతిరూపమైన ఆత్మ మరియు జగత్తు పూర్ణము.



బలము అన్నియు తుష్టిని పొందుగాక. అన్నియు ఉపనిషత్తు లందుక్తమై బ్రహ్మమయమైనవి. నేను బ్రహ్మత్వమును నిరాకరింప కుందును గాక. బ్రహ్మత్వము నన్ను నిరాకరింపకుందు గాక. మా ఇద్దరి యందు పరస్పర నిరాకరణ మనునదే లేక పోవును గాక. ఆత్మ రతుడైన నాలో ఉపనిషత్తులందు నియుక్తమైన ధర్మము నెలకొనుగాక. అది తప్పక నెలకొనుగాక.

**ఓం ప్రణవో ధనుః శరోహ్యాత్మా॥**
**బ్రహ్మతల్లక్ష్యముచ్యతే । అప్రమత్తేన వేద్ధవ్యం**
**శరవత్తన్మయో భవేత్ ॥ (ముండకోపనిషత్)**

ప్రణవము అనగా (ప్రాణాపానగతిలో పైకి – క్రిందికి సంచరించు సహజమైన ఝంకార శబ్దమును) ధనుస్సుగాను, మనో నిష్ఠనే బాణముగా చేసికొని, బ్రహ్మస్థానమును "గురి"గా చేసికొని అప్రమత్తుడై (అనగా మైమరుపులేని హెచ్చరికతో) వింటి నుండి విడువబడిన బాణము విచలితము గాక గురి వైపు సాగునట్లు, ప్రాణునితో కూడిన మనస్సు బ్రహ్మస్థానము వైపు సాగనిమ్ము.

**యస్మిన్ ద్యౌః పృథివీచాంతరిక్షమోతం మనః ।**
**సహప్రాణైశ్చ సర్వైః తమేవైకం జానథ॥**
**ఆత్మానమన్యా వాచో విముంచథామృత స్యైషసేతుః॥**

ఇక్కడ తెలిసికొనవలసినది ఆత్మనే. అది ద్యులోకము మరియు పృథివి మధ్య మనస్సు ప్రాణునితో కూడి వ్యాప్తమై సర్వమును తెలియును. మనస్సు ప్రాణునితో కూడినపుడే ఆ ఆత్మజ్ఞానము సాధ్యము. మనో చాంచల్యమునకు విమోచన మొసగు ప్రాణమే అమృతత్వమునకు సేతువు. మరి ఏ మార్గము నుండీ ఆత్మజ్ఞానము సాధ్యపడదు. ఆత్మజ్ఞానము కానిదే అమృతత్వము సాధ్యపడదు.

**అరా ఇవ రథనాభౌ సంహతా యత్ర నాద్యః ।**
**స ఏషో అంతశ్చరతే బహుధా జాయమానః॥**

**తద్వక్తార మవతు। అవతు మామ్ ॥**
**అవతు వక్తార మవతు వక్తారమ్॥**
**ఓం శాంతిః శాంతిః శాంతిః (ఐతరేయోపనిషత్)**

నా వాక్కు అనగా గతాగతులందు పుట్టు (బయలు దేరు) శబ్దము మనస్సు నందు ప్రతిష్ఠితమగు గాక. మనస్సు ఆ శబ్దము నందే నెలకొనుగాక. ఆ శబ్దము మరియు మనస్సు ఏకమై, సత్యజ్ఞానములను పొందుగాక. నేను తత్త్వాకాంక్షినై, అహోరాత్రములు తపించి బుద్ధికి గోచరమైన ఋతమును, అనగా యావత్ సృష్టికి వెనుకనున్న సూత్రమును ఆంతర్యమునందెరిగి, సత్యమునే వచింతును. అది నన్ను కాపాడుగాక. నా గురువును కాపాడుగాక. నా గురువులను సదా కాపాడు గాక.

**ఓం సహనా వవతు । సహనౌ భునక్తు ।సహవీర్యం కరవావహై**
**తేజస్వి నావధీతమస్తు । మా విద్విషావహై ॥**
**ఓం శాంతిః శాంతిః శాంతిః (కేన, కఠ, తైత్తిరీయోపనిషత్తులు)**

మన మిద్దరము అనగా ప్రాణ – మనస్సులు (అట్లేగురు – శిష్యులు) జంటగా జీవింతము. జతగా అశనము స్వీకరించి వీర్యవంతులమై పుష్టిని పొందుదము. అశనముచే వీర్యమును, వీర్యము వలన తేజస్సును పొంది పరస్పరము విరోధపడక జీవింతము.

**ఓం ఆప్యాయంతు మమాంగాని। వాక్ ప్రాణశ్చక్షుః।**
**శ్రోత్రమథో బలమిన్ద్రియాణి చ సర్వాణి ।**
**సర్వం బ్రహ్మోపనిషధం । మాహం బ్రహ్మ నిరాకుర్యాం**
**మా మా బ్రహ్మ నిరాకరోదనిరాకరణ మస్త్వ నిరాకరణం మేఽస్తు।**
**తదాత్మని నిరతేయ। ఉపనిషత్సు ధర్మాస్తే ।**
**మయి సంతు తే మయి సంతు ॥**
**ఓం శాంతిః శాంతిః శాంతిః (చాందోగ్య, కేనోపనిషత్తులు)**

నా అంగాంగములు, వాక్కు, ప్రాణము, కనులు, చెవులు, నా



ఆ పూర్ణము నుండియే ఈ పూర్ణము ఉద్భవించినది. ఈ పూర్ణము లేకున్నను ఆ పూర్ణమునకు బాధ లేదు. ఇది అందు చేరినను అది అదిగానే మిగులును.

ఇక్కడ అది మరియు ఇది పూర్ణముగాపేర్కొన్నను ఇది దాని వలననే ఉద్భవించినది. దీనికి అస్తిత్వము నందుండుటకు కావలసినంత మాత్రము పూర్ణమున్నది. జీవులు దానిని తెలిసికొని, దానిలో ఐక్యమై ముక్తులు కావలసియున్నది. జీవులకు ఆశ్రయమొసగి పోషింపదగినంత పూర్ణత ఈ జగత్తునకు కలదు. అంతే.

**ఓం ఈశావాస్య మిదం సర్వం । యత్కించ జగత్యాం జగత్।**
**తేన త్యక్తేన భుంజీథా । మాగృధః కస్యస్వి ద్ధనమ్ ।**
**కుర్వ న్నేవేహ కర్మాణి । జిజీవిషేచ్ఛతం సమాః।**
**ఏవం త్వయి నాన్యథేతోఽస్తి । న కర్మ లిప్యతే నరే ॥**
**ఓం శాంతిః శాంతిః శాంతిః (ఈశావాస్యోపనిషత్)**

పరశ్రేష్ఠుని నుండి ఉద్భవించి “ఈశ”, “ఈశ్వర” యని పేర్కొన బడిన శక్తి, “ఈశ్” అను శబ్దముతో కూడి సర్వవ్యాపకమైనది. అది మనలోనూ ఉన్నది. ‘ఈశ్’ శబ్దము యొక్క ఉగమమైన ప్రాణునికి వాయువు యొక్క గతాగతి యందు ఉత్పన్నమైన అన్నమే పోషక ద్రవ్యము. అదే మనస్వధనము. దానినే భుజింపతగును. పరధనమును ఆశింపకూడదు. ఈ విధముగా యజ్ఞకర్మ (ప్రణవోపాసన – యోగ విద్యాసాధన – ప్రాణాయామము) లో సాగుచూ నూట ఇరవై సంవత్సరములు జీవించవలెను. అట్లు జీవించిన వారికి కర్మదోషములు అంటవు (శతము అంటే నూరు కాదు నూట ఇరవై అంటారు ప్రభువులు).

**ఓం ఏకోవశీ సర్వభూతాంతరాత్మా ఏకం రూపం బహుధా యః కరోతి**
**తమాత్మస్థం యేఽను పశ్యంతి ధీరాః**
**తేషాం సుఖం శాశ్వతం నేఽ తరేషామ్ ॥**
**ఓం శాంతిః శాంతిః శాంతిః (కఠోపనిషత్. 2-2-12)**

సమస్త జీవుల అంతరాత్మయందున్న ఒకటే అయిన మూల చేతనము సమస్తమును తన వశమునందుంచుకొని, బహురూపము లందు ఆడుచున్నది. ఎవరు ఆత్మ యందు స్థిరచిత్తులై దీనిని తెలిసి కొందురో అటువంటి ధీరులకు శాశ్వతమైన సుఖము లభించును. ఇతరులకు లేదు.

**ఓం శంనో మిత్రః శం వరుణః। శంనో భవత్వర్యమా ।**
**శంన ఇంద్రో బృహస్పతిః । శంనో విష్ణురురుక్రమః ।**
**నమోబ్రహ్మణే । నమస్తే వాయో । త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి।**
**త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మవదిష్యామి। ఋతం వదిష్యామి।**
**సత్యం వదిష్యామి । తన్మామవతు । తద్వక్తారమవతు॥**
**అవతుమాం । అవతు వక్తారం ॥**
**ఓం శాంతిః శాంతిః శాంతిః (తైత్తిరీయోపనిషత్ 1-2-1)**

మిత్ర, వరుణ, ఆర్యములు మంగళ మొసగుదురు గాక. ఇంద్ర బృహస్పతులు కృపచేయుదురు గాక. విశాలగతి గల విష్ణువు కల్యాణ ప్రదుడగును గాక. బ్రహ్మకు నమస్కారము. వాయువునకు నమస్కారము. వాయుదేవా! నీవే ప్రత్యక్ష బ్రహ్మవు. నీవే ప్రత్యక్ష బ్రహ్మవని చెప్పుచున్నాను. నేను బుద్ధికి గోచరమగు ఋతమును. అంటే యావత్ సృష్టికి వెనుకనున్న సూత్రమును ఆంతర్యమున నెరిగి సత్యమునే చెప్పెదను. అది నన్ను రక్షించును గాక. నా గురువులను రక్షించుగాక. ఇచట వివిధ దేవతల వర్ణన కలదు. సృష్టియందున్నట్లే మన దేహము నందును ఒక్కొక్క భాగమునకు లేక కర్తవ్యమునకు ఒక్కొక్క అభిమాన దేవత కలిగి, ఆ దేవతా కృప వలన ఆయా విషయముల లేక కర్తవ్యముల సమగ్రత సమకూడును. ఉదా : మిత్రుడు (సూర్యుడు) ప్రాణ ప్రవృత్తికి, పగటికి అభిమాన దేవత. వరుణుడు అపానవృత్తికి, రాత్రిక అభిమాన దేవత. ఇంద్రుడు బలమునకు, బృహస్పతి వాక్కు మరియు బుద్ధికి అభిమాన దేవతలు. విష్ణువు ఆకాశ తత్త్వమునకు అభిమాన దేవత.



వాయువును ప్రత్యక్ష బ్రహ్మ అనుట ఎందుకనగా, ఆత్మ మరియు ప్రాణ రెండూ స్థూలమునకు గోచరము కావు. అయితే వాని సాక్షాత్కారము నకు వాయువు సిద్ధమై, స్థూలమునకు గోచరమగును. వాయువు లేనిదే సద్గతి అసాధ్యమగుట వలన, బ్రహ్మత్వమునకు వాయువే ప్రత్యక్ష చాలకుడు.

**ఓం భద్రం కర్ణేభిః శృణుయామదేవాః**
**భద్రం పశ్యే మాక్షభిర్యజత్రాః**
**స్థిరైరంగై స్తుష్టువాం సస్తనూభిః। వ్యశేమ దేవహితం యదాయుః**
**స్వస్తిన ఇంద్రోవృద్ధ శ్రవాః। స్వస్తినః పూషావిశ్వవేదాః ।**
**స్వస్తినస్తార్క్ష్యో అరిష్టనేమిః। స్వస్తినో బృహస్పతిర్దధాతు ॥**
**ఓం శాంతిః శాంతిః శాంతిః (ముండకోపనిషత్)**

ఓ దేవాధిదేవతలారా ! మా చెవులు సదా కల్యాణ కారకమునే (ప్రాణుని ఝంకారమును) విను గాక! మా కనులు (భ్రూమధ్యము నందొక్కటిగా కూడి) అఖండ కల్యాణమును చూచుగాక. శరీరము, సర్వాంగములు, దృఢముగా పుష్టి కలిగి సదాయోగమున నిరతమై, యోగము ద్వారా తన్ను తాను సచేతన పరచుకొని, దైవ విద్యుక్తమైన పూర్ణాయుస్సును పొంది తెచ్చిన కర్తవ్యమును పరిపూర్తి చేయును గాక. అన్నియు ఒక్కటిగా చేరి పరమేశ్వరుని సేవలో శ్రమించు గాక.

శ్రేష్ఠుడైన ఇంద్రుడు (ఇంద్రియములకు అధిపతి) శుభప్రదుడగు గాక. జ్ఞానసూర్యుడు (జ్ఞానదాత) మేల్కొను గాక. అరిష్ట నాశకుడైన గరుడుడు (అమృతదాత) కృప చేయు గాక. గురువు దయ చూచును గాక.

**ఓం వాఙ్మే మనసిప్రతిష్ఠితా । మనో మేవాచి ప్రతిష్టిత।**
**మా వీరా వీర్మ ఏధి । వేదస్యమ ఆణీస్థః శ్రుతంమేమా।**
**ప్రహాసీర నేనాధితేనాహోరాత్రాన్ సందధామి॥**
**ఋతం వదిష్యామి । సత్యం వదిష్యామి । తన్మామవతు।**